


దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 168 శనివారం 21-06-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## 26న గోల్కొండ కోటలో బోనాలు ప్రారంభం



నార్సింగ్, జూన్ 20: రాష్ట్ర ప్రజలు నెలరోజుల పాటు అంగరంగ వైభవంగా జరుపుకొనే బోనాల ఉత్సవాలు ఈనెల 26 నుంచి జరుగుతాయి. ఆ రోజు గోల్కొండ కోటలోని ఎల్లమ్మ(జగదాంబిక) ఆలయంలో ఉత్సవాలు మొదలవుతాయి. జ్యేష్ఠ అమావాస్య తర్వాత వచ్చే గురువారం లేదా ఆదివారం బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఈసారి ఆ అమావాస్య ఈనెల 25న వస్తుండటంతో ఆ మర్నాడు గురువారం బోనాల జాతరకు తెరలేవనుంది. గోల్కొండ తర్వాత సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి, లాల్ దర్వాజ మహంకాళి ఆలయంలో పూజలు జరుగుతాయి. ఆషాఢ మాసంలో ఆఖరి రోజు గోల్కొండ కోటలోనే చివరి బోనం పూజ జరుగుతుంది. దీంతో ఉత్సవాలు పూర్తవుతాయి.


## రేవంత్‌రెడ్డి క్వాష్ పిటిషన్‌పై తీర్పు వాయిదా



హైదరాబాద్, జూన్ 20: తనపై పెట్టిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును కొట్టివేయాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. గోపన్‌పల్లిలోని భూవివాదంపై రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే ఆయన సోదరుడు కొండల్‌రెడ్డి, మరో వ్యక్తి తనను కులం పేరుతో దూషించారంటూ ఎన్. పెద్దిరాజు కేసు పెట్టారు.

## ట్రంప్ ఆహ్వానాన్ని కాదని వచ్చా..

**భోంచేసి మాట్లాడుకుందామన్నారు**
**అయితే జగన్నాథుడి కోసం**
**వినమ్రంగా తిరస్కరించా: మోదీ**
**అమెరికా అధ్యక్షుడి లంచ్ ఆఫర్‌ను**
**జగన్నాథుడి కోసం వినమ్రంగా తిరస్కరించా**
**భువనేశ్వర్‌లో ప్రధాని మోదీ వెల్లడి**
**రూ.18,600 కోట్ల ప్రాజెక్టుల ప్రారంభం**



**భువనేశ్వర్, జూన్ 20:** జగన్నాథ మహాప్రభుని భూమికి రావాలనే ఉద్దేశంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానాన్ని కూడా తిరస్కరించానని ప్రధాని మోదీ వెల్లడించారు. 'రెండ్రోజుల క్రితం జి-7 సదస్సు కోసం కెనడాలో ఉన్నాను. అధ్యక్షుడు ట్రంప్ నాకు ఫోన్ చేశారు. 35 నిమిషాలు మాట్లాడుకున్నాం. ఎలాగూ కెనడా దాకా వచ్చారు కదా.. వాషింగ్టన్ మీదుగా వెళ్లండని అడిగారు. కలిసి భోజనం చేద్దాం.. మాట్లాడుకుందామని ఆహ్వానించారు. బాగా ఒత్తిడి తెచ్చారు కూడా. ఆహ్వానించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశాను. అయితే జగన్నాథుని నేలకు వెళ్లడం నాకు చాలా ముఖ్యమంటూ వినమ్రంగా తిరస్కరించాను. మహాప్రభు పట్ల మీ భక్తిప్రపత్తులే నన్ను ఇక్కడకు తీసుకొచ్చాయి' అని ప్రజలనుద్దేశించి అన్నారు. ఒడిసాలో మొదటిసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా శుక్రవారం భువనేశ్వర్‌లో జరిగిన వార్షికోత్సవ సభలో ఆయన ప్రసంగించారు.

# బండి ఫోన్లూ ట్యాప్


**ఆయన వాంగ్మూలం కోరిన సిట్**
**షెడ్యూల్ చూసి చెబుతానన్న సంజయ్**
**రాజకీయంగా ఎదుర్కోలేక ట్యాపింగ్‌తో కేసీఆర్ కుట్రలకు పాల్పడ్డారని ఆరోపణ**
**బాధితులను ఎదురుగాపెట్టి ప్రభాకర్‌రావును ప్రశ్నిస్తున్న సిట్**
**అప్పటి డీజీపీలు చెప్పినట్టే చేశానంటున్న ఎస్ఐబీ మాజీ చీఫ్**
**పలువురి వాంగ్మూలాలు నమోదు**

**హైదరాబాద్/కరీంనగర్, జూన్ 20:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఫోన్లు కూడా ట్యాప్ అయినట్టు సిట్ గుర్తించింది. దీనితో ఆయన వాంగ్మూలం తీసుకునేందుకు సిట్ అధికారులు సిద్ధమయ్యారు. దీనిపై శుక్రవారం రాత్రి బండి సంజయ్‌కు ఫోన్ చేశారు. ఒకటి రెండు రోజుల్లో నోటీసులు ఇస్తామని, వాటికి సమాధానం ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన బండి సంజయ్.. నోటీసులు అందిన తర్వాత తన షెడ్యూల్ చూసుకుని సమయం చెబుతానని తెలిపారు. ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలోని ఎస్ఐబీ బృందం తమ తప్పులు బయటపడకుండా పక్కా వ్యూహాత్మకంగా వ్యవహరించిందని.. అవసరం తీరగానే ట్యాపింగ్ సాక్ష్యాలను నాశనం చేసుకుంటూ వచ్చిందని సిట్ అధికారులు విచారణలో గుర్తించారు. ట్యాపింగ్ డేటాను ధ్వంసం చేయడంలో ప్రణీత్‌రావు కీలకపాత్ర వహించినట్టు తేల్చారు. ఈ క్రమంలో మావోయిస్టులకు సంబంధించిన డేటా కూడా పోయిందని సిట్ అధికారులు భావిస్తున్నారు. సుమారు 42 హార్డ్ డిస్క్‌ల్లోని డేటాను ధ్వంసం చేయడంలో ప్రణీత్‌రావు సఫలమైనా.. పాత కంప్యూటర్లు, మిగిలిన హార్డ్‌డిస్కుల ముక్కల నుంచి 2023 నవంబర్ నెలలో చేసిన ఫోన్ ట్యాపింగ్ వివరాలను అధికారులు రిట్రీవ్ చేసినట్టు తెలిసింది. ఈ క్రమంలో సుమారు 650 ఫోన్ నంబర్లకు సంబంధించి 15 రోజుల డేటా లభించిందని.. దాని ఆధారంగా ఆ ఫోన్ నంబర్లను వినియోగిస్తున్న వారిని సిట్ అధికారులు పిలిచి, సాక్షులుగా వాంగ్మూలాలను నమోదు చేస్తున్నారు. సిట్‌కు దొరికిన డేటాలో సీఎం రేవంత్‌రెడ్డి సన్నిహితులు, కుటుంబ సభ్యులతోపాటు పొంగులేటి సహా కొందరు రాష్ట్ర మంత్రుల ఫోన్ నంబర్లు కూడా ఉన్నట్టు సమాచారం. అయితే దుబ్బాక, మునుగోడు ఉప ఎన్నికల సమయంలో తమ ఫోన్లను ట్యాప్ చేశారంటూ బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఆరోపించిన క్రమంలో.. అప్పటి ట్యాపింగ్ డేటా విచారణాధికారులకు అందుబాటులోకి రాలేదని, ధ్వంసమై ఉంటుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ప్రభాకర్‌రావు బృందం తాము ట్యాప్ చేస్తున్న ప్రముఖులకు కోడ్ నేమ్స్ పెట్టిందని, ఆ కోడ్‌తోనే ట్యాపింగ్ డేటాను నిల్వ చేసేదని గుర్తించినట్టు తెలిసింది. సిట్ అధికారులు శుక్రవారం కూడా ప్రభాకర్‌రావును సుదీర్ఘంగా ప్రశ్నించారు. ఒకరిద్దరు సాక్షులను ఆయన ఎదురుగా కూర్చోపెట్టి 'వారి ఫోన్లు మావోయిస్టులవి ఎందుకు అవుతాయి? ఎందుకు ట్యాపింగ్ చేయించారు?' అని సిట్ అధికారులు ప్రశ్నించినట్టు సమాచారం. ఎంత అడిగినా తనకేమీ గుర్తులేదని, కింది సిబ్బంది పంపిన ఫోన్ నంబర్లను ట్యాపింగ్ అనుమతి కోసం రివ్యూ కమిటీకి పంపానని ప్రభాకర్‌రావు చెప్పినట్టు తెలిసింది. కొందరు ప్రముఖ రాజకీయ నాయకులను ప్రస్తావిస్తూ వారి ఫోన్లను ఎందుకు ట్యాప్ చేశారని అధికారులు ప్రశ్నించగా... నాటి డీజీపీలు మహేందర్‌రెడ్డి,



అంజనీకుమార్, ఇంటెలిజెన్స్ చీఫ్ అనిల్‌కుమార్‌లకు అంతా తెలుసని, తాను కేవలం తన డ్యూటీ మాత్రమే చేశానని పేర్కొన్నట్టు సమాచారం. అక్రమ ట్యాపింగ్ మీ డ్యూటీ కాదు కదా అని అధికారులు ప్రశ్నిస్తే.. మౌనం వహిస్తున్నట్టు తెలిసింది. కాగా, ప్రభాకర్‌రావును ప్రకటిత నేరస్తుడిగా పేర్కొనాలంటూ సిట్ దాఖలు చేసిన పిటిషన్‌పై నాంపల్లి కోర్టు శుక్రవారం విచారణ జరిపింది. కోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్‌రావు హాజరుకావడంతో.. సిట్ అభ్యర్థనను తిరస్కరించింది.

# యోగాతో ప్రపంచ ఐక్యత



**- ఆరోగ్య భారత్ నిర్మాణంలో పౌరులంతా భాగమవ్వాలి: గవర్నర్ జిష్ణుదేవ్**
**- యోగాను మతంతో ముడిపెట్టడం సరికాదు: వెంకయ్యనాయుడు**
**- భారత్ ప్రపంచానికి ఇచ్చిన గొప్ప బహుమతి యోగా: కిషన్‌రెడ్డి**
**- కౌంట్‌డౌన్ వేడుకలో పాల్గొన్న సాయిదుర్గాతేజ్, తేజ సజ్జ, మీనాక్షి**
**- నేడే అంతర్జాతీయ యోగా దినోత్సవం**
**- గచ్చిబౌలిలో 5వేల మందితో కార్యక్రమం**

**బర్కత్‌పుర, హైదరాబాద్, జూన్ 20:** ప్రపంచమంతా వసుదైక కుటుంబంలా ఐక్యం కావడానికి యోగా ఉపయోగపడుతుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. మానసిక, శారీరక, ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ యోగాను ఆచరించి భారత నవ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవానికి శుక్రవారం కౌంట్‌డౌన్ మహోత్సవం నిర్వహించారు. కేంద్ర ఉక్కు, బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ మాట్లాడుతూ.. యోగా దినోత్సవం, జూన్ 21 భారతదేశం గర్వించదగ్గ రోజు అని చెప్పారు. యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత ప్రధాని మోదికే దక్కిందన్నారు. నేడు ప్రపంచమంతా యోగాను ఆచరిస్తుండడంతో భారతదేశం విశ్వగురువుగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. యోగా ఒక థెరపీ, మెడిసిన్, అన్ని సమస్యలకు రెమిడీ అని అన్నారు. యోగాకు జాతి, మతం లేదని, అందరి జీవన వి?ధానమని చెప్పారు. అలాంటి యోగాకు మతంతో ముడిపెట్టడం సరికాదని అభిప్రాయపడ్డారు. సర్వధర్మాలకు సంబంధించిన ఆరోగ్య శాస్త్రం యోగా అని అన్నారు. యోగాపై అనవసరమైన రాజకీయాలు చేయడం తగదని సూచించారు. యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో జరిగే వేడుక తెలుగు ప్రజలు గర్వించాల్సిన విషయం అన్నారు. ఇక, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని అన్నారు. యోగానే మనకు ప్రథమ డాక్టర్ అని, యోగా సర్వరోగ నివారిణి అని తెలిపారు. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారతదేశం ప్రపంచానికి ఇచ్చిన అద్భుత బహుమతి యోగా అన్నారు. 200 దేశాలు యోగాను ఆచరిస్తున్నాయనే విషయం భారతీయులంతా గర్వించాల్సిన అంశమని కిషన్ రెడ్డి తెలిపారు. కాగా, ఈ కౌంట్‌డౌన్ మహోత్సవంలో కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ, ఎంపీలు ఈటల రాజేందర్, విజయేంద్రప్రసాద్, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్, ఎమ్మెల్సీలు ఏవీఎన్ రెడ్డి, అంజిరెడ్డి, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నరసింహారావు, సినీ నటులు సాయి దుర్గాతేజ్, తేజ సజ్జ, మీనాక్షి చౌదరి, కుష్బూ, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్, గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో శనివారం 'యోగా డే'ను నిర్వహిస్తున్నారు. సుమారు 5వేల మందితో నిర్వహించే ఈ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సహా పలువురు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొంటారు.

# మాట్లాడుకుందాం

**గోదావరి, కృష్ణా జల వివాదాలపై రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులం కూర్చొని చర్చిద్దాం**
**23న మంత్రివర్గ సమావేశం ఉంది.. అందులో బనకచర్లపై సమాలోచన**
**ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



న్యూఢిల్లీ, జూన్ 20: "గోదావరి - బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా ఇతర జల వివాదాలపై రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులం కలిసి కూర్చుని మాట్లాడుకుందాం. ఈనెల 23న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఉంది. అందులో చర్చించి, ఆ తర్వాత నేనే ఒకడుగు ముందుకేసి చంద్రబాబును చర్చలకు ఆహ్వానిస్తా" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రానికి ఏపీ ప్రీ ఫీజిబులిటి రిపోర్ట్ (పీఎఫఆర్) ఇవ్వడం వల్లే వివాదం మొదలైందన్నారు. పీఎఫఆర్ ఇచ్చే ముందే తెలంగాణతో చర్చించి ఉంటే వివాదం ఉండేది కాదన్నారు. ఏపీతో విభేదాలు కోరుకోవడం లేదని, అలాగని రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. మోదీ ప్రధాని సీట్లో కుర్చోవాలంటే చంద్రబాబు మద్దతు కావాలని, అందుకే, ఏపీ సర్కారు పీఎఫఆర్ ఇచ్చిన వెంటనే కేంద్రం స్పందిస్తోందని, బనకచర్లపై అన్ని రకాల చర్యలకు సిద్ధమైందని తెలిపారు. అదే సమయంలో, 18 నెలలుగా తాము ఎన్నిసార్లు కలిసినా స్పందించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఇద్దరు సీఎంలు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై చర్చిద్దాం. ఒకరోజు కాకపోతే నాలుగు రోజులైనా చర్చలకు సిద్ధమే. న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దాం" అని వ్యాఖ్యానించారు. రాష్ట్రాల మధ్య జల వివాదాలు చర్చల ద్వారానే పరిష్కారం అవుతాయని తెలంగాణ వంద శాతం విశ్వసిస్తుందని, అనవసర రాద్ధాంతాలు తెలంగాణకు ఇష్టం లేదని స్పష్టం చేశారు. వివాదాల పరిష్కారంలో తనకెలాంటి బేషజాలు లేవని, రాష్ట్ర ప్రయోజనాల కోసం దేనికైనా సిద్ధమేనని చెప్పారు. ఇది ఇద్దరు వ్యక్తుల మధ్య సమస్య కాదని, రెండు రాష్ట్రాలకు సంబంధించిన వ్యవహారమని తెలిపారు. పైన, కింద ఉన్న ఏ రాష్ట్రాలతోనూ తాము వివాదాలను కోరుకోవడం లేదని, మహారాష్ట్ర, కర్ణాటకతో జల వివాదాలు తలెత్తితే.. ఏపీ, తెలంగాణ కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు.

# వంద ఎకరాలకు నీరు ఇచ్చే చెరువు కాపాడండి

## అధికారులకు ఫిర్యాదు చేసిన రైతులు



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం జూన్ 20**
సుజాతనగర్ మండల పరిధిలో గల గరీబు పేట గ్రామం నివాసులు, పోతులూరి కుంట చెరువ క్రింద సాగు చేసే రైతులు సుమారు వంద ఎకరాలు సాగు చేసుకుంటున్నామని పోతులూరి కుంట నీటి పై ఆధార పడిన వారమని కుంట ప్రాంతం భూమి సుమారు ఎనిమిది ఎకరాలు భూమిలో కొత్తగూడెం ప్రాంతం రామవరం నివాసి కాంగ్రెస్ నాయకులు మోతుకూరి ధర్మరావు పోతులూరి కుంట చెరువుని ఆక్రమించుకొని జెసిబి సహాయంతో లెవల్ చేస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు పోతులూరి కుంట చెరువు నీటితో వంద సంవత్సరాల పై చిలుకు కాలం నుండి మా తాతలు, తండ్రులు, మేము వ్యవసాయం చేసుకుంటున్న మనీ భూమి సదరు కుంట రెవిన్యూ పరిధిలో గల ప్రభుత్వం భూమి ఉన్నదని కాంగ్రెస్ నాయకులు ధర్మరావు గరీబ్ పేట , ప్రాంతం మాజీ ఎంపీటీసీ బోయిన భద్రం అండదండలతో జెసిపి సహాయంతో ఆ చెరువును లెవెల్ చేస్తున్నారని ఆ గ్రామ రైతుల జీవనాధారం కోల్పోతున్నామని కోరుతూ పోతులూరి కుంట చెరువును రక్షించాలని కోరుతూ అక్రమన దారుణపై చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు ఫిర్యాదు చేశారు

# చుంచుపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సమావేశాలు

## పాల్గొన్న ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘు రాంరెడ్డి

**తొలి సమయం మాత్రమే కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం జూన్ 20**
చుంచుపల్లి మండలంలోని నందాతండా, ధన్ బాద్, గౌతంపూర్, రుద్రంపూర్, పెనగడప గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎంపీ రామ సహాయం రఘు రాంరెడ్డి పాల్గొన్నారు. మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, పెదబాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తదితర కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆత్మీయ సమావేశంలో ఎంపి మాట్లాడుతు కాంగ్రెస్ పథకాలను వివరించారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేసి ఇంకా ముందుకు తీసుకుపోవడానికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో దగా పడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టే విధంగా మేనిఫెస్టోను రూపొందించడమే కాక వాటిని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలియచే యడానికి సంతోషిస్తున్నామన్నారు. వివిధ వర్గాలను, సంఘాలను, సంస్థలను వ్యక్తులను సంప్రదించి, వారి సమస్యలను విశ్లేషించి ఓ తేజోవంతమైన మరియు సమగ్ర సుస్థిర తెలంగాణాను అభివృద్ధి పరచే విధంగా ముందుకు వెళుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లోని ప్రతీ హామీని తప్పకుండా అమలుచేసి తెలంగాణ ప్రజల భవిష్యత్తును బంగారు బాటలో ముందుకు నడిపిస్తామని యావత్తు తెలంగాణ సమాజానికి హామీ ఇస్తున్నామని తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో చుంచుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంతోటి పాల్, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్,



కాంగ్రెస్ నాయకుడు జేవిఎస్ చౌదరి, రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, టెలికాం బోర్డు సభ్యులు బోదాసు కనకరాజు, ఆర్టీఏ బోర్డు సభ్యులు బాదర్ల జోషి, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, ఎస్ పితాంబరం, కాంగ్రెస్ నాయకులు బాల పాసి, తలుగు అనిల్, రావి రాంబాబు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ శ్రేణులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు మహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సెంటర్ లైటింగ్ సిస్టం ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని



**తొలి సమయం వరంగల్ జూన్ 20**
పశ్చిమ నియోజవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రోజున 49 వ డివిజన్ లో రూ. 41 లక్షలతో రెవెన్యూ కాలనీ నుండి ఆటో స్టాండ్ జంక్షన్ వరకు సెంటర్ లైటింగ్ సిస్టమ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూపశ్చిమ నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యమని ప్రతి ప్రాంతానికీ అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కట్టుబడి ఉన్నానని. ప్రజల ఆవశ్యకతల్ని గుర్తించి, ఆయా శాఖలతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నమని తెలిపారు. ఈ రోజు ప్రారంభించిన సెంటర్ లైటింగ్ సిస్టమ్ వలన రాత్రి వేళ ప్రజలకు మెరుగైన రహదారి భద్రత కలుగుతుంది. ప్రజల హితమే నాకు ప్రధానం. ఇప్పటికే ఎన్నో రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు అభివృద్ధి చేయగా ఇప్పుడు విద్యుత్ రంగంలోనూ ఆధునికత తీసుకొస్తున్నమని వివరించారు. ఇదే సందర్భంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేసి, ప్రతి ఒక్క నిరాశ్రయ కుటుంబానికీ ఇల్లు ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. త్వరలోనే మరిన్ని ఇళ్లకు శంకుస్థాపన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# KMC లో మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్ ను ప్రారంభించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య




**తొలి సమయం వరంగల్ జూన్ 20**
కాంగ్రెస్ పాలనలో వరంగల్ వైద్య హబ్ గా రూపుదిద్దుకుంటోందని, అన్ని రకాల సేవలతో ప్రత్యేకంగా నిలుస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం కాకతీయ మెడికల్ కళాశాలలో మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్ ను స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ వైద్య విద్యార్థులు పాఠ్యాంశాలకే పరిమితమవకుండా.. పరిశోధనలపై దృష్టిసారించేందుకు ఈ యూనిట్ దోహదం చేస్తుందని తెలిపారు. యూనిట్ ద్వారా పరిశోధనలు చేపడితే వైద్యశాస్త్ర పురోగతి మరింత సుసాధ్యం అవుతుందని ఎంపీ అన్నారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులకు ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, %ఖవీజ% ప్రిన్సిపల్ రామ్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రైతుల ఖాతాల్లో రైతు భరోసా రూ.137.74 కోట్లు జమ

**తొలి సమయం వరంగల్ జూన్ 20**



జిల్లాకు చెందిన రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రూ. 137.74 కోట్లను జమ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వానాకాలం సీజన్లో రైతులకు పంటల సాగుకు మద్దతునిస్తూ జిల్లాకు చెందిన 13 మండలాల రైతులకు రైతు భరోసా పథకం కింద నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. హనుమకొండ జిల్లాలోని 13 మండలాలకు చెందిన 148,581 మంది రైతులకు రూ. 137.74 కోట్లను పంటల సాగు కు పెట్టుబడి సహాయాన్ని జమ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.

# వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి కు ముకుంద జ్యువెలర్స్ ఎగ్జిక్యూటివ్ టీం ఆహ్వానం

**తొలి సమయం వరంగల్ జూన్ 20**
ముకుంద జూలర్స్ వారి ఎగ్జిక్యూటివ్ టీం స్టోర్ విజిట్ కు ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి హాజరు కానున్నారు.



# పలువురిని పరమార్శించిన ఎంపి ఆర్ఆర్ఆర్



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూన్ 20**
కొత్తగూడెం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రైటర్ బస్తి గొల్లగూడెం కి చెందిన కాంగ్రెస్ కార్యకర్త అఫ్జల్ పాషా కుటుంబాన్ని, ఎంపీ రామసాహాయం రఘురామ రెడ్డి శుక్రవారం పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అఫ్జల్ పాషా కుటుంబానికి తన ప్రఘాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అఫ్జల్ పాషా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్ధిస్తున్నట్లు చెప్పారు. చిన్న వయసులో వారు మృతి చెందడం బాధాకరం అఫ్జల్ కుటుంబానికి తీరని లోటు అన్నారు. అదే విధంగా గౌతంపూర్లో గోల్కొండ శంకర్ మాతృమూర్తి గోల్కొండ లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో పాటుగా మోజెస్, గురువులు, సురేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# సండే బ్రిక్స్ చాలెంజ్" ఏర్పాట్లను పరిశీలించిన డి ఆర్ డి ఓ



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూన్ 20**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ, ఆదివారం ఉదయం ప్రగతి మైదానంలో నిర్వహించనున్న "సండే బ్రిక్స్ చాలెంజ్" కార్యక్రమానికి సంబంధించి అవసరమైన ఏర్పాట్లను డి ఆర్ డి ఓ.ఎం. విద్యా చందన ప్రగతి మైదానంలో పరిశీలించి, సంబంధిత అధికారులు, ఉద్యోగులతో ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,"ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ హితమైన మట్టి ఇటుకలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆరోగ్యకరమైన జీవనశైలి, శారీరక శ్రమకు ప్రోత్సాహం, పర్యావరణ పరిరక్షణ ఇవి మూడూ ఇందులో భాగం అవుతాయి" అని తెలిపారు. పోటీలో పాల్గొన్న ఉత్తమ ప్రతిభావంతులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ , డిపిఎంలు, ఏపీఎంలు, డీఈఓ కార్యాలయానికి చెందిన సీఎంఓలు, మున్సిపాలిటీ మరియు మేప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా NCC (ఎన్.సి.సి)

# యోగ డే అవేర్నెస్ ర్యాలీ

## అబ్బని కుంటలోని ప్లాటినం జూబ్లీ హై స్కూల్ (అగ ఖాన్ ఎడ్యుకేషన్ సర్వీస్ ఇండియా సంస్థ వారి ఆధ్వర్యంలో




**తొలి సమయం వరంగల్ జూన్ 20**
నిర్వహించబడుతున్నది) వారు యోగ డే సందర్భాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించినారు. 10(%ు)దీఅ చీజజ% వరంగల్ వారి ఆదేశాల మేరకు 21వ తేదీన యోగా డే సందర్భాన్ని పురస్కరించుకొని యోగ డే అవేర్నెస్ గురించి (ఎన్సిసి)%చీజజ% విద్యార్థుల ర్యాలీ నిర్వహించమని ప్లాటినం జూబ్లీ హై స్కూల్ యాజమాన్యానికి తెలిపారు. తేదీ 20-06-2025న ప్లాటినం జూబ్లీ హై స్కూల్ ప్రాంగణము లో పాఠశాల ప్రిన్సిపల్ జగదీష్ పేచే ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగా చేయడం వలన ఉపయోగాల గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపల్ ఉత్తం చటర్జీ ,సెక్షన్ హెడ్స్, ఉపాధ్యాయ బృందం, అడ్మిన్ ఆఫీస్ వారు పాల్గొన్నారు. తదనంతరం తేదీ 20-06-2025న ప్లాటినం జూబ్లీ హై స్కూల్ ప్రాంగణము నుండి అబ్బని కుంట పరిసర ప్రాంతాల యందు పి. జె.హెచ్. ఎస్. ఎన్. సి. సి. విద్యార్థిని విద్యార్థులు %చీ.జ.జ%. ఆఫీసర్ బసికే నవీన్ సన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించినారు. ఈ ర్యాలీలో కార్పొరేటర్ వసుకుల బాబు, కాంగ్రెస్ కార్యకర్తలు జన్ను వివేక్, జాషువా, వినోద్, ప్రీతి ఉపాధ్యాయిని తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# పేదల కలల సాకారం వైపు ఇందిరమ్మ ప్రభుత్వం పయనం

**వెంగళరావు సాగర్ పునరుద్ధరణకు 33 కోట్లు - వెంగళరావు సాగర్ ప్రాజెక్టు గిరిజనులకు జీవనాధారం**

**గత ప్రభుత్వ పాలకులు వెంగళరావు సాగర్ ప్రాజెక్టు పునరుద్ధరణను విస్మరించారు**

**రైతుల సంక్షేమానికి ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది**

**అశ్వరావుపేట నియోజకవర్గం పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట జూన్ 20**

పేదల కలలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ప్రభుత్వం పయనిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం అశ్వరావుపేట నియోజకవర్గం లోని చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మరియు ములకలపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించి ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మరియు భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో 130 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా సునావత్ పార్వతి %ఃశీ% నాగేశ్వరరావు ఇందిరమ్మ,ఇంటి పనులకు మంత్రి భూమిపూజ నిర్వహించారు. అనంతరం తిప్పనపల్లి గ్రామంలో కోటి 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అన్నపురెడ్డిపల్లి మండలం మర్రిగూడెం గ్రామంలో 34 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అట్ల లక్ష్మి %ఃశీ% మోహన్ రావు ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ నిర్వహించారు. ములకలపల్లి మండలం మాదారం గ్రామంలో 24 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా పుష్పలత ఇందిరమ్మ ఇంటి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.. ఈ పర్యటనలో భాగంగా మొత్తం ఐదు హై లెవెల్ బ్రిడ్జి పనులు చంద్రుగొండ మండలం సీతాయి గూడెం 2/కి. మీ వద్ద 3.20 కోట్లు, అన్నపురెడ్డిపల్లి మండలం కంపగూడెం గ్రామం 1/0 కి. మీ వద్ద 3.25 కోట్లు, ములకలపల్లి మండలం చింతలపాడు 3/4 కి. మి వద్ద 2.10 కోట్లు మరియు ములకలపల్లి మండలం పాతూరు గ్రామం 0/400 కి. మి వద్ద 1.60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న హై లెవెల్ బ్రిడ్జ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవాడి సొంతింటి కల సహకారం చేసేందుకు గాను మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లను మంజూరు చేశామన్నారు. దీనిలో భాగంగా అశ్వరావుపేట నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా ఈ గిరిజన ప్రాంతానికి 1000 అదనపు ఇందిరమ్మ ఇండ్లను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. తిప్పనపల్లి గ్రామంలో 130 ఇండ్లు మంజూరు అయ్యాయని అందులో 75 పైగా ఇళ్ల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతుందని, మిగిలిన ఇండ్ల నిర్మాణం కూడా వేగవంతంగా చేపట్టాలని లబ్ధిదారులను మంత్రి కోరారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు దశలవారీగా ప్రతి సోమవారం నిధులను విడుదల చేయడం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 17 వేల కోట్లు రుణమాఫీ చేయగా, ప్రస్తుత ప్రభుత్వం 10 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయలను రైతులకు మాఫీ చేసిందన్నారు. రైతు భరోసా పథకం కింద ఇటీవల తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసినట్లు మంత్రి చెప్పారు. పేదల సంక్షేమానికై ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో పేదల సంక్షేమానికి పెద్దపీట ఈ ఇందిరమ్మ ప్రభుత్వం వేస్తుందని అన్నారు. చంద్రుగొండ మండలంలోని వెంగళరావు సాగర్ ప్రాజెక్టు పునరుద్ధరణకు 33 కోట్లు మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. అశ్వరావుపేట నియోజకవర్గ పర్యటనలో భాగంగా మంత్రి వెంగళరావు సాగర్ ప్రాజెక్ట్ పునర్నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రాజెక్టు మరమ్మత్తులు, సర్క్యులర్ బీచ్ నిర్మాణం తదితర పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. 2019 వరదల్లో తీవ్రంగా దెబ్బతిన్న ఈ ప్రాజెక్టు సమస్యను గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ప్రాంత రైతులకు వెంగళరావు సాగర్ ప్రాజెక్టు జీవనాధారం అని అన్నారు. గత ప్రభుత్వానికి ఈ గిరిజన ప్రాంతం ఇందులోని పంట పొలాలు కనిపించలేదని, పెద్ద పెద్ద ప్రాజెక్టులు వైపే చూసింది కానీ, కనీసం ఆలోచన లేకుండా వెంగళరావు ప్రాజెక్ట్ మరమ్మతులకు నిధులు ఇవ్వలేదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మరియు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ కృషితో ఈ ప్రాజెక్టుకు జీవం పోసే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా చిట్ట చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రాజెక్టులకు గౌరవం ఇవ్వని వారి పాలనతో పోలిస్తే ప్రజల ఆశయాలకు అనుగుణంగా వారి ఆశయాలను నెరవేర్చే విధంగా ఈ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని మంత్రి చెప్పారు. ఈ పర్యటనలో హౌసింగ్ పిడి శంకర్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వరరావు మరియు జిల్లా అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# గంజాయి, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్**



**తొలి సమయం వరంగల్ జూన్ 20**

హనుమకొండ గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, వాటి భారీన పడి భావి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ మాట్లాడుతూ డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం ప్రపంచానికి సామాజిక సమస్యగా పరిణమించిందన్నారు. దేశ అభివృధిలో చోదక శక్తిగా నిలిచే యువత డ్రగ్స్,ఆల్కహాల్, మాదక ద్రవ్యాల మత్తులో చిక్కుకొని తమ శక్తి సామర్థ్యాలు నిర్వీర్యం చేసుకుంటున్నారని అన్నారు. డ్రగ్స్ మాదక ద్రవ్యాల దుర్వినియోగంతో యువత వినాశనకరంగా మారుతుందని,యువతపై ఉన్న ఆశలు, ఆకాంక్షలు కన్న కలలు విచ్ఛిన్నమై కుటుంబాలలో ఆనందకరమైన జీవితానికి అవరోధం కావడం శోఛనీయమన్నారు.ఐరాస ప్రపంచ డ్రగ్స్ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా జరపాలని 1987 నుండి ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం అరికట్టేందుకు సభ్యదేశాల ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీచేస్తూ మాదక ద్రవ్యాల మహమ్మారికి వ్యతిరేకంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం, రవాణా వల్ల ఏర్పడే దుష్ఫలితాల పట్ల ప్రజలకు పౌరసమాజానికి అవగాహన చైతన్యం కలిగించడం ముఖ్య ఉద్దేశమన్నారు. జూన్ 26 న నిర్వహించే అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక అవగాహన వారోత్సవాలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటం జరిగిందని, అందుకు గాను సమావేశాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాధక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక అవగాహన వారోత్సవాలు అనగా 20.06.2025 మొదలుకొని 26.06.2025 కార్యక్రమాల నిర్వహణ గురించి చర్చించటం జరిగినది.అందులో భాగంగా మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక అవగాహన జిల్లా కమిటీ సభ్యులు పోస్టర్ ఆవిష్కరి%శీ%చడం జరిగినది. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, నార్కోటిక్స్ డిఎస్పి సైదులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, సామాజిక కార్యకర్త ఈవి. శ్రీనివాసరావు, ఎఫ్ ఆర్ ఓ రవికృష్ణ, హోప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఆచార్య, హెల్పింగ్ హ్యాండ్ డి అడిక్షన్ కేంద్రం రాము, తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారం అభినందనీయం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**పీడియాట్రిక్ విభాగంలో దాతలతో కలసి పరికరాలను ప్రారంభించిన కలెక్టర్**

**తొలి సమయం వరంగల్ జూన్ 20**

ఎంజీఎం ఆసుపత్రిలో పీడియాట్రిక్ విభాగానికి పరికరాలు అందించిన దాతల సహకారం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.శుక్రవారం యంజీఎం ఆసుపత్రిలోని పీడియాట్రిక్ విభాగానికి బిలియన్ హాట్స్ బ్రీతింగ్ ఫౌండేషన్, జనప్రియ సంయుక్త ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద 60 లక్షల రూపాయల విలువ చేసే పీడియాట్రిక్ విభాగానికి చఅవసరమయ్యే ఎక్స్ రే, ఈ సీజీ మెషిన్, పారా మానిటర్లు, డబుల్ సర్ఫేస్ ఫోటో థెరపీ వంటి13 వివిధ రకాల పరికరాలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఫౌండేషన్ ప్రతి నిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ తో పాటు పొరుగు రాష్ట్రాలైన చత్తీస్గఢ్ మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలకు సేవలు అందిస్తున్న ప్రభుత్వ మహాత్మా గాంధీ ఆసుపత్రిలో సి ఎస్ ఆర్ కింద దాతలు అందించిన పరికరాల వల్ల ఎన్ఐసీయూ, ఎస్ ఎన్ సి యు పీడియాట్రిక్ విభాగాలు బలోపేతమై చిన్నారులకు మరింత మెరుగైన సేవలు అందించుటకు తోడ్పడుతాయని అన్నారు. దాతలు ముందుకు వచ్చి మరింత ఉదారత వహించి ఆసుపత్రికి కావాల్సిన అవ సరాలను కల్పించాలని కలెక్టర్ కోరార ం.ఆసుపత్రి ద్వారా రోగులకు మరింత మెరుగైన సేవలు అందించుటకు గత సంవత్సరం కాలం నుండి తరచుగా తనిఖీలు చేస్తూ ఆసుపత్రి బలోపేతం, మెరుగుదలకు కృషి చేయడం జరుగుతున్నదని అన్నారు.అనంతరం ఎంజిఎం ఆసుపత్రి ఆధ్వర్యంలో దాతలకు శాలువాలతో సన్మానిం



చారు ఈ కార్యక్రమంలో బిలియన్ హార్ట్స్ బ్రీతింగ్ ఫౌండేషన్ కంట్రీ హెడ్ సుధా జిజారియా, జనప్రియ చైర్మన్ రవీందర్ రెడ్డి, ఎండి సతీష్ కుమార్, ఎంజీఎం పర్యవేక్షకులు కిషోర్, డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్ఎం ఓ లు, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలి సమయం వరంగల్ జూన్ 20**

ఎంజీఎం దవాఖానలో రోగులకుమెరుగైన వైద్య సేవలు అందించుటకు కృషి చేయాలని వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద వైద్యాధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎంజీఎం ఆసుపత్రిని సందర్శించి ఐసీసీయు, పిడియాట్రిక్స్, జనరల్, ఓ పి, పేషెంట్ అటెండెంట్స్ నిరీక్షణ గది,తదితర విభాగాలనుపరిశీలించారు.దవాఖానల్లో మౌలిక వసతులు, మందుల నిల్వలు, రోగులకు అందుతున్న వైద్య సేవలపై సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్, ఆర్ఎంవో, విభాగాధిపతులను అడిగి తెలుసుకున్నారు. సుమారు మూడు గంటల పాటు ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్య అధికారులతో క్షేత్ర స్థాయిలో కలియతిరిగి ఆసుపత్రి, పరిసరాలు, పారిశుద్ధ్యం పరిశీలించి సమస్యలు తెలుసుకొని పరిష్కరణకు తగు సూచనలు చేశారు.ఆసుపత్రి ఆవరణలో ఉన్న క్యాంటీన్ ను ఇతర స్థానానికి మార్చాలని, అంతర్గత రోడ్లకు మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి అందుతున్న వైద్యం పట్ల తెలుసుకున్నారు. హృదయ చికిత్స విభాగంలో అమర్చిన కంప్లైంట్ బాక్స్ ను కలెక్టర్ తెరవగా, సక్రమంగా వైద్య సేవలు అందడం లేదని ,సిబ్బంది దురుసుగా వ్యవహిస్తృన్నారని ఫిర్యాదులో పేర్కొనగా కలెక్టర్ తీరును మార్చుకొని మానవతా దృక్పథంతో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని, వైద్య సిబ్బందికి అందుబాటులో ఉండాలని సూచిం చారు. వైద్యులు సిబ్బందికి ఐడి కార్డులు ఉండా లన్నారు. దవాఖాన ఆస్తుల రక్షణ, రోగుల భద్రతా విష యంలో సెక్యూరిటీ సంస్థ బాధ్యత డాక్టర్లతోపాటు సెక్యూరిటీ, శానిటరీ, పేషెంట్ కేర్ సిబ్బందికి వేర్వేరుగా భద్రతా అంశాలపై కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆదేశించారు .కలెక్టర్ వెంట ఎంజిఎం పర్యవేక్షకులు కిశోర్, డి ఎం హెచ్ ఓ, ఎంపిడిసిల్ డీఈ మల్లికార్జున్, డిబిసిడిఓ పుష్పలత,ఆర్ ఎం ఓలు,వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# హనుమకొండ కాపువాడలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**తొలి సమయం వరంగల్ జూన్ 20**

కాపువాడలో సీసీ రోడ్లు, సైడ్డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని శుక్రవారం రోజున వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 'ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి అర్హుడికి ఇల్లు అందేలా చూడటం మా ప్రభుత్వ ధ్యేయం. అభివృద్ధి ఒక నిరంతర ప్రక్రియ. ప్రతి కాలనీకి అవసరమైన మౌలిక సదుపాయాలుసీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి లైట్లు, నీటి సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తున్నాను.ప్రతి కుటుంబం నిత్యం మెరుగైన జీవనోపాధి కోసం అవసరమైన వాతావరణాన్ని కల్పించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నాం. ప్రజల సహకారంతో, అధికారుల చురుకైన భాగస్వామ్యంతో మన అభివృద్ధి మరింత వేగంగా కొనసాగుతుంది.ప్రజలు సమస్యలు చెప్పడమే కాదు, వాటి పరిష్కారంలో పాలుపంచుకునే విధంగా వ్యవహరించాలని కోరుకుంటున్నాను. సమగ్ర అభివృద్ధి కోసం ఇది అత్యవసరం." అని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,మేయర్ గుండు సుధారాణి కాలనీలో పర్యటించారు. స్థానిక ప్రజలతో సంభాషిస్తూ అక్కడి డ్రైనేజీ వ్యవస్థను స్వయంగా పరిశీలించారు. నీటి నిల్వలు, మురుగు సమస్యలపై అధికారులకు తగిన సూచనలు అందజేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదే డివిజన్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి భూమిపూజ నిర్వహించారు.

## ఎంపీ వద్దిరాజు పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశానికి హాజరు



**తొలి సమయం వరంగల్ జూన్ 20**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశానికి హాజరయ్యారు.స్థాయీ సంఘం నాలుగు రోజుల అధ్యయన యాత్ర కర్ణాటకలోని మంగళూరులో శుక్రవారం ప్రారంబమైంది,ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఛైర్మన్ సునీల్ తర్కరే అధ్యక్షత వహించారు.పెట్రోలియం,సహజ వాయువు ఉత్పత్తులు,వాటి ధరలు,వినియోగదారులకు అందుతున్న సేవలు,వాటి డిమాండ్,మరింత మెరుగైన,సత్వర సేవలు అందించేందుకు తీసుకుం టున్న, చేపట్టవలసిన చర్యలు,ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు పలు సూచనలు చేశారు,సలహాలిచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సర్వీ రమేష్ ను పరామర్శించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



**తొలి సమయం తొర్రూరు జూన్ 20**

తొర్రూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ యాదవ్ బావ సర్వీ రమేష్ యాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ, పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఈరోజు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు..ప్రమాదం జరిగిన వెంటనే సంఘటన గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తక్షణమే వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. అనంతరం బాధితుడిని హైదరాబాద్‌కి తరలించి అక్కడ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగించినప్పటికీ, వైద్యుల ప్రయత్నాలు ఫలించకపోవడంతో రమేష్ యాదవ్ అనర్థవశాత్తు మరణించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ, రమేష్ యాదవ్ మరణం బాధాకరం. ఆయన కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం. ఈ విషాద సమయంలో కుటుంబానికి మనమందరం అండగా నిలుద్దాం అని పేర్కొన్నారు..వారి వెంట..మండల నాయకులు, పట్టణ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు, ఉన్నారు..

## సాంస్కృతిక పోరాటం ద్వారా సమాజ మార్పుకు కృషి చేయాలి

**తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం సభ**

**టీ పి ఎస్ కె మాండల నూతన కమిటీ ఎన్నిక**



**తొలిసమయం, ఇల్లందు.జూన్ 20.**

సమాజంలో వివిధ రకాల ఆధిపత్య భావజాలం ద్వారా సమాజం పై దాడి జరుగుతుందని ఈ నేపథ్యంలో ప్రత్యన్మాయ సాంస్కృతిక పోరాటం అవశ్యకత ఏర్పడిందని సాంస్కృతిక రంగంలో పోరాటం నిర్వహించడం ద్వారా సమాజ మార్పుకు కృషి చేయాలనీ తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం(టి పి ఎస్ కె ) ఇల్లందు మండల నాయకులు మన్నెం మోహన్ రావు పిలుపునిచ్చారు. ఇల్లందు ఏలూరి భవన్ లో టి పి ఎస్ కె సభ ఆర్ బి జె రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధిపత్య భావజాలని నిరంతరం పెంచి పోషించే వ్యవస్థలను ఎదుర్కోవడం ప్రతి ఒక్కరి భాద్యత అని అన్నారు. సమాజంలో నేడు వ్యక్తి వాదం, వినిమయ వాదం, మనవ సంబంధలతో సహా సర్వం సరకుగా మారుతుందని, కులం, మతం, భాష, సాహిత్యం కళలు, ఆచారాలు, అలవాట్లు, కట్టుబాట్లు, సాంప్రదాయలపై ఆధిపత్య భావజాలం దాడి జరుగుతుందని దానిని ఎండగట్టలని పిలుపునిచ్చారు. ప్రజల అభివృద్ధికి, ఐక్యతకు, స్వేచ్ఛకు, మానవ నాగరికతకు సవాల్ గా నిలిచిన సామాజిక, సాంస్కృతిక రుగ్మతలు అన్నింటిని ఎదిరించడం ఎదుర్కోవడన్ని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం నిర్వహిస్తుందని ప్రతి ఒక్కరు దీనిలో భాగస్వామ్యం కావాలని కోరారు. టి పి ఎస్ కె నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా వజ్జా సురేష్, మన్నెం మోహన్ రావు . తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఇల్లందు మండల నూతన కమిటీని 19 మందితో ఎన్నిక చేయడం జరిగింది. నూతన అధ్యక్షులుగా వజ్జా సురేష్, కార్యదర్శిగా మన్నెం మోహన్ రావు ఉపాధ్యక్షులుగా ఆర్ బి జె రాజు, వైకుంఠం, మరియా సహాయ కార్యదర్శులుగా జలాల్, చిన్ని,లీల మణి లతో పాటు మరో 11 మందిని నూతన కమిటీ సభ్యులుగా ఎన్నిక చేయడం జరిగింది. ఈ సభను ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆలేటి కిరణ్, ట్రేడ్ యూనియన్ నాయకులు కృష్ణ లు మాట్లాడారు. ఈ సభలో పద్మ, సంతోష, తాండ్ర కాంతమ్మ, వీరయ్య,వీరభద్రం, భిక్షం, శంకర్, సత్యనారాయణ కోరి, లక్ష్మి నారాయణ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారి బోనాలు తాత్కాలికంగా వాయిదా

**- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రకటన**

**- రాజకీయ విభేదాలను అమ్మవారికి ముడిపెట్టి ఇబ్బందులు సృష్టిస్తారనే నిర్ణయం**



**తొలి సమయం వరంగల్ జూన్ 20**

ప్రతిష్టాత్మకంగా వరంగల్ భద్రకాళి అమ్మవారికి బోనాలు నిర్వహించేందుకు గతంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. అయితే, ఇటీవల భద్రకాళి బోనాలకి సంబంధించి కొంతమంది నుంచి అభ్యంతరాలు వెలువడిన నేపథ్యంలో, పలు మాధ్యమాల్లో ఈ విషయంపై తప్పుడు వార్తలు ప్రచురితమైన దృష్ట్యా, ఈ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయాలని అనుకున్నట్టు స్పష్టం చేశారు. ప్రస్తుతం స్థానికంగా నెలకొన్న రాజకీయ విభేదాలను... పవిత్రమైన అమ్మవారికి ముడిపెట్టి కొంతమంది ఉద్దేశపూరితంగా ఇబ్బందులు సృష్టిస్తారమో అని... ఈ కార్యక్రమంలోకి అసాంఘిక శక్తులను ప్రేరేపించి గొడవలు సృష్టిస్తారన్న అనుమానంతో తాత్కాలికంగా బోనాలు నిర్వహణ రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. కాగా, భద్రకాళి అమ్మవారి టెంపుల్ పరిధిలో శాఖాహార బోనాలే ఉంటాయని స్థానిక ఈఓ, వేదపండితులు, ప్రభుత్వం పలుమార్లు పునర్ఘాటించారని అన్నారు. ఆగమ శాస్త్రం ప్రకారమే, వేద పండితుల నిర్ణయం మేరకు భద్రకాళి టెంపుల్ లో నిర్వహించాలని అనుకున్న మాన్నారు. అయితే, కొంతమంది మాంసాహారంతో బోనాలు నిర్వహిస్తున్నట్టు చెప్పడంతో ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్ళాయని చెప్పారు. రాజకీయాల కోసం భక్తుల మనస్సుల్లో తప్పుడు భావాలు నింపడం సహేతుకం కాదన్నారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి సురేఖ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. 22వ తారీఖు భద్రకాళి అమ్మవారి టెంపుల్ లో నిర్వహించాలన్న బోనాలను తాత్కాలికంగా రద్దు చేయాలని భావించినట్టు వివరించారు.స్థానిక ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకి ఎటువంటి ఇబ్బందులు కలగొద్దని ఈ నిర్ణయం తీసుకున్నామని, భద్రకాళి అమ్మవారి బోనాల నిర్వహణపై సంప్రదింపులు జరిపిన అనంతరం భవిష్యత్ కార్యాచరణ ప్రకటించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా భక్తులకు తెలియజేయదలచినది %-% అమ్మవారి పట్ల నిష్కల్మషమైన భక్తి, సంప్రదాయాల పరిరక్షణ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. కొంతమంది ప్రచారం చేసిన సమాచారం వల్ల ఏర్పడిన అపోహలకు తావులేదన్నారు. భద్రకాళి అమ్మవారి విశిష్టతను పెంపొందించేందుకు, ప్రభుత్వం వేద పండితుల సలహా మేరకు, ప్రజాప్రతి నిధుల సూచనల ఆధారంగా తగిన సమయంలో బోనాలను వైభవంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉందన్నారు.

# ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**బచ్చన్నపేట జూన్ 20 తొలి సమయం న్యూస్**

గ్రామాలను దండోరోధ్యమ కేంద్రాలుగా మలచాలి. ,ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా నిలిచిన అన్ని కులాలకు కృతజ్ఞతలు తెలుపుతాం. దేశవ్యాప్తంగా అన్నివర్గాల ప్రజల కోసం ఉద్యమిస్తాం ఫోటో రైటప్: బోడ సునీల్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షలు జనగామ జిల్లా ఇంచార్జీ జూలై 7 వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున నిర్వహించాలని , దండోరా జెండాను ఆవిష్కరించి అన్ని కులాల పెద్దలను సత్కరించి కృతజ్ఞతలు తెలపాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనగామ జిల్లా ఇంచార్జీ బోడ సునీల్ మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ బచ్చన్నపేట మండల ముఖ్య కార్యకర్తల సమావేశం శ్రీనివాస గార్డెన్ లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనగామ జిల్లా ఇంచార్జ్ బోడ సునీల్ మాదిగ పాల్గొని వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్దాలుగా రాజీలేని పోరాటం చేసి విజయం సాధించడం జరిగింది. ఈ పోరాటానికి అన్ని కులాలు మద్దతు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి శ్రేయోభిలాషులుగా సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ సత్కరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ప్రారంభించినా అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిందని అన్నారు. గుండె జబ్బుల చిన్నారుల ఉచిత ఆపరేషన్ల కోసం, ఆరోగ్యశ్రీ పథకం కోసం, వికలాంగులు వృద్ధులు వితంతువుల పెన్షన్ల కోసం ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ల కోసం తెలంగాణ అమరుల కుటుంబాల సంక్షేమం కోసం, మహిళలపై అత్యాచారాలను అరికట్టడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని పాలకుల మీద పోరాడి విజయం సాధించిందని అన్నారు. ఈ ఫలితాలు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు అనుభవిస్తున్నారని అన్నారు. సుదీర్ఘ కాలం ప్రజల్లో ఉండి అన్ని వర్గాలకు ఉద్యమం ద్వారా సేవ చేసినందుకే మంద కృష్ణ మాదిగకి పద్మశ్రీ పురస్కారం దక్కిందని అన్నారు.ఈ అవార్డు మాదిగ జాతికి దక్కిన గౌరవమని అన్నారు.ఎస్సీ వర్గీకరణ సాధించిన నేపథ్యంలో సమాజంలోని అన్ని వర్గాల ప్రయోజనాల దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో ముందుకు సాగుతామని అన్నారు.జూలై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో దండోరా జెండాను



ఆవిష్కరించాలని అన్నారు. నూతన కమిటీలు,ప్రతి గ్రామంలో సభలు నిర్వహించి పెద్ద ఎత్తున వేడుకలు చేయాలని పిలుపునిచ్చారుఈకార్యక్రమంలో ఎంఎస్పి జనగామ జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి సందెన రవిందర్, ఎంఎస్పి నాయకులు అల్వాల నర్సింగ్ రావు, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి, అల్వాల రాజు, నల్ల అంజయ్య , అల్వాల అనిల్, తుడుం రాజ్ కుమార్, పాకాల కుమారస్వామి, అల్వాల బాలరాజు, కనకయ్య, కొల్లూరి సంపత్ అల్వాల విజయ్ బెడ బుడగ జంగం మండల అధ్యక్షులు సిరిపాటి రాందాస్,చింతల చంటి,మోతె రవి, పస్తాం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పని, మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్

**రైతన్నలకు కాంగ్రెస్ పెట్టుబడి భరోసా!**

**బచ్చన్న పేట జూన్ 20 తొలి సమయం న్యూస్**

వర్షాకాలం పంటల సాగు ముందు రైతుల ఖాతాల్లోకి పెట్టుబడి సాయం జమ కావడం కాంగ్రెస్ ప్రభుత్వ కృషికి నిదర్శనమని బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి తెలిపారు. ఈ సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు మాట్లాడుతూ ఈ రైతు భరోసా నిధులు పంట విత్తనాలు, ఎరువులు, పనిముట్లు సిద్ధం చేసుకునే దశలో ఉన్న రైతులకు పెను ఊరటనిచ్చాయని వ్యాఖ్యానించారు."మాట తప్పని, మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్ అన్నారు. రైతన్నలకు అవసరమైన సమయానికి పెట్టుబడి సాయం అందించిన ప్రభుత్వం మీద రైతుల్లో నమ్మకం బలపడుతోంది. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోంది" అని అన్నారు.రైతుల సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి బాటపెడుతుందని, రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒకొకటిగా నెరవేరుతున్నాయని



తెలిపారు. ఈ ఆర్థిక సాయంతో పంటల సాగు వేగంగా ప్రారంభమవుతుందన్నారు. ఇప్పటికీ రైతు భరోసా కింద నాలుగు ఐదు ఎకరాల రైతులకు రైతు భరోసా నిధులు వారి అకౌంట్లో జమ చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో రైతులకు ,పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో నేరుగా అందుతాయని తెలియ జేశారు.

## ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు నందు

# ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం

**తొలిసమయం, ఇల్లందు.జూన్, 20**

ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డు నందు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు రేగళ్ల నాగలక్ష్మి గారు ఈరోజు ముగ్గు పోయించుకొని ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ హాజరై ప్రభుత్వ నిబంధన ప్రకారం కొలతలు వేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ గిరీశా , ఇందిరమ్మ ఇంటి కమిటీ సభ్యులు జీవీ భద్రం, ఉలింగ సతీష్, వనజ, లింగంపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# సిపిఐ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు,

# గాజర్ల రవికి న్యూ డెమోక్రసీ నివాళులు

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం.**

**తొలిసమయం, ఇల్లందు.జూన్, 20.** భూపాలపల్లి జిల్లా, టేకుమట్ల మండలం, వెలిశాల గ్రామం, సిపిఐ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు, శాంతి చర్చల ప్రతినిధి గాజర్ల రవి(అలియాస్)గణేష్ కు న్యూడెమోక్రసీ నివాళులు అర్పించింది. వెలిశాలలో జరిగిన గాజర్ల రవి సంతాప సభలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం పాల్గొని నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



అనేక సంవత్సరాలుగా దోపిడీ పాలన అంతమొందిం చడానికి పేదల పక్షాన పోరాడుతున్న నాయకులను ఆపరేషన్ 'కాగార్ పేరుతో బిజెపి ప్రభుత్వం అత్యంత కర్కశంగా హత్యలు చేస్తుందని విమర్శించారు. 2026 మార్చి వరకు దేశంలో నక్సలిజాన్ని అంతమొందిస్తామని మోడీ అమిత్ షా లు ప్రకటించారని అన్నారు. దేశంలో ఉన్న మౌలిక సమస్యలను, దోపిడీ పీడన, అసమానతలను నిర్మూలించ కుండా ఆ సమస్యలు పరిష్కారం కోసం పోరాడుతున్న వారిని బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో హత్య చేయడం నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. అడవిలోని సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పడానికి ఆపరేషన్ కగార్ ను ఏర్పాటు చేశారని ఈ పేరుతో ఆదివాసులపై జరుగుతున్న హత్యలు దాడులను నిలిపివేయాలని, ఆపరేషన్ కగార్ ను రద్దు చేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.గాజర్ల రవి మృతికి సంతాపం తెలుపుతూ కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు యాసారపు వెంకన్న, మేకల సారన్న ,ప్రజలు ,ప్రజాస్వామికవాదులు పాల్గొన్నారు.

# సింగరేణి విజిలేన్సు 'ఓ మిథ్య'

**డాక్టర్ శంకర్ నాయక్**

**తొలిసమయం, ఇల్లందు.జూన్, 20.** అవినీతికి అడ్డుకట్ట వేసి అక్రమార్కుల భరతం పట్టడానికి ఉద్దేశించిన సింగరేణి విజిలెన్స్ విభాగం ఓ మాయాజాలముగ ఓ మిథ్యాలా తయారైంది. అవినీతి సమాచారమిస్తే 10000 పారితోషికము ఇస్తాను అంటూ పెద్ద ప్రకటనలు ఇచ్చుకొని అట్టహాసం చేసిన యాజమాన్యం వెలది కోట్ల కుంభకోణాలు వెలుగులోకి వస్తున్న వాటి లోకి విచారంలో కనీసం విచారణ జరపడమే కాకుండా అవినీతిపరులను రక్షించేందుకు ప్రయత్నిస్తు, విజిలేన్సు పెద్దవాళ్ల చేతిలో ఆయుధం గా మారింది. విజిలేన్సు యొక్క విచారణ పై నమ్మకం పోయింది. ఇటీవల మెడికల్ అన్‌ఫిట్‌లు మరియు బదిలీలలో ఫైరవీలులో 50 లక్షలు వసులు చేసాడని విజిలేన్సు ఒక డ్రైవర్ను ఎ సి బి కి అప్పచెప్పి చేసిన హడావుడి అంత ఇంత కాదు.పత్రికలో వచ్చిన వరుస కథనాలు చూస్తే విజిలెన్సు ఎ సి బి హడవుడిలో ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుంది.50 లక్షలు వసులు చేసిన సదరు డ్రైవర్ కొంత మంది అధికారులకు ఇచ్చాడని అని న్యూస్ గుప్పుమన్నాయి. ఆఫీసర్స్ ను కూడ అరెస్ట్ చేస్తరని అందరు భావించారు. కాని పెద్ద తలకాయలేవి అరెస్ట్ కాలే దు. %ూజడీ% వ్యవహారంలో చిత్తశుద్ధి లేదని, కేవలం పెద్దవాళ్లను తిమింగలాలని రక్షించే భాగోతం అని అందుకే విజిలెన్సు పావుగా మారింది అని అందరు అనుకుంటున్నారు. ఎ సి బి చేసిన హడావుడి మాములు కాదు. 50 లక్షల లావా దేవీలకు ఇంత హంగామా చేసిన విజిలెన్సు శాఖ, సింగరేణి యాజమాన్యం పెద్ద సొరచేపలు చేసిన 5000 కోట్ల అవినీతి వార్తలు వెలుగులోకి రాగానే స్పందించిన తీరు అందరు నోరెళ్ల బెట్టుకునేలా చేసింది.50 లక్షల లావాదేవిలపై ఇంత హడావుడి చేసిన సింగరేణి విజిలేన్సు శాఖ 5000 కోట్ల అవినీతి వ్యాపారాలపై ఎంత హడావుడి చేయాలి. చాల చేయాలి, కాని ఏమి హడావుడి లేదు. ఆ వ్యవహారాలలో ఉన్నవి చాల పెద్ద తలకాయలు. సింగరేణి విజిలెన్స్ మరియు ఎ సి బి చిన్న చేపలను పట్టుకోవడంలో చూపుతున్న తీరు ఆసక్తి తిమింగలాలను పట్టడంలో లేదు. ఆ చేపను కూడా ఒక స్వచ్ఛమైన చిత్త శుద్ధితో పట్టింది కాదు.సింగరేణి విజిలేంసు మాయజాలం గురించి చెప్పుకోవాలంటే ఇటీవల పదవీ విరమణ పొందిన ఒక సిఎంఓ గారిపై విజిలేంసు హడావుడి గురించి తప్పకుండ చెప్పుకోవాలి. సదరు మెడికల్ ఆఫీసర్ పై పీకల్లోతు అవినీతి ఆరోపణలు ఉన్నాయంటారు. మెడికల్ అన్‌ఫిట్‌లలో భారీ స్కాములు అవినీతి చేసారానే ఆరోపణలు ఉన్నాయి. అలాంటప్పుడు ఆ అధికారి పదవీ విరమణ చేస్తున్న మార్చి నెలలో మెడికల్



బోర్డు సమావేశాన్ని యాజమాన్యం ఎందుకు అనుమతించింది. పదవీ వీరమన రోజుకు మూడు రోజుల ముందే సింగరేణి విజిలెన్సుకు ఆమెయొక్క అవినీతి గుర్తుకొచ్చిందా? ఇంతకాలం సింగరేణి విజిలెన్సుకు ఆమె అవినీతిపై సమాచారం లేదా?. సరిగ్గ పదవీ విరమణ మంత్లోనే, మూడు రోజుల ముందే గుర్తుకు వచ్చిందా? మూడు రోజుల ముందు ఆమెపై విజిలేన్సు దాదులు నిర్వహించి, వల్ల కుటుంబ సభ్యుల మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని హడావుడి చేసిన వెంటనే సింగరేణి చీఫ్ విజిలేన్సు అధికారులు డైరెక్టర్స్, సిఎండి ఆమెను సత్కరించడమేమిటి. ఇ తతంగం చూసి జనం ముక్కు మీద వేలు వేసుకున్నారు. కాని ఇందులో అనేక అనుమానాలు ఉన్నాయి. సింగరేణి విజిలెన్సు పెద్ద వాళ్ళకు ఒక ఏ .టీ .ఎం .యంత్రమైందా అనిపిస్తుంది. ఆమె దగ్గర డబ్బు రాబట్టడానికి ఈ తతంగమంతా నడిపించరా అనే సందేహాలు వచ్చాయి. ఈ వ్యవహారం చూస్తుంటే సందేహాలు నిజమనే అనిపిస్తున్నాయి .సింగరేణి రిటైర్డ్ సిఎంఓ అవినీతిపై, ఇప్పటి వరకు జరిగిన అన్నీ అన్‌ఫిట్లా లావాదేవీలపై, 5000 కోట్ల అవినీతిపై సీబీఐ విచారణ చేపట్టాలి. ఒక సమర్థ ఐఏఎస్ అధికారి ను సింగరేణి సీఎండీ గా వేయాలి.

# జూన్ 21న జరిగే ప్రపంచ యోగా దినోత్సవం జయప్రదం

**కోరుతూ పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ ర్యాలి**

**తొలిసమయం, ఇల్లందు.జూన్, 20.** ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ముందస్తుగా ప్రజలను చైతన్య వంతులు చేయడానికై ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లోని నడక సాధకులు మరియు పాదం, వర్తమాన్ యోగా సెంటర్ వారు పెద్ద ఎత్తున యోగా ర్యాలీ మరియు మానవ హారాన్ని నిర్వహించారు. ప్రపంచ యోగా దినోత్సవం జయప్రదం చేయాలని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రామనాథం, రాకమ్ శ్యాం బాబు, యోగా నిపుణులు సంధ్య పిలుపునిచ్చారు. యోగా సంబందించిన నినాదాలతో పెవిలియన్ గ్రౌండ్ నుండి మయూరి సెంటర్ మీదుగా పాత బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి మయూరి సెంటర్ లో మానవ హారం నిర్వహించారు. ప్రపంచ యోగా దినోత్సవం రోజున ఖమ్మం నగర ప్రజలు పెవిలియన్ గ్రౌండ్ నడక సాధకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామిణ వైద్యులు డాక్టర్ పిట్టల నాగేశ్వ రరావు, విజయ్, వెంకట్,మందా వెంకటేశ్వర్లు, సావిత్రి ,స్వరూపరాణి ,భాగ్యలక్ష్మి, యోగా నిపుణులు మమత, వాణి మరియు కొండపల్లి జగన్,గిరి,



షఫీ,భాస్కర్, నల్లమోతు వెంకటేశ్వరావు, శ్రీనివాస్, సీతమ్మ,మాధవి తదితరులు పాల్గొన్నారు

# ఆగిన సీసీ రోడ్డు పనులు

**ఆగమవుతున్న శివరాంపల్లి ప్రజలు - కాంట్రాక్టార్ పత్తాకు లేడు- అధికారుల జాడలేదు**

**పన్నులు వసూలు చేసే అధికారులు ఇవేందుకు పట్టించుకోరు... అంటున్న ప్రజలు**

**రాజేంద్రనగర్ ప్రతినిధి జూన్ 20** నిత్యం ప్రజలు రద్దీగా తిరుగుతూ నిరంతరం ప్రజలకి ఉపయోగపడే పనులైన సిసి రోడ్లు సకాలంలో పూర్తి చేయక ప్రజలకు ఇక్కట్లను గురించే స్తున్నారు. అధికారులుచూసి చూడనట్టు వదిలేస్తు కేవలం ప్రజలు ఉన్నది పనులు కట్టడం కోసమే అనే విధంగా వ్యవహరిస్తున్న తీరు ఆగ్రహం తెప్పిస్తుంది వివరాల్లోకి వెళ్తేశివారంపల్లి గ్రామంలో కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న సీసీ రోడ్ పనులను



కాంట్రాక్టర్ సడన్‌గా నిలిపివేయడంతో వాహనదారులు స్థానికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కాంట్రాక్టర్లు గత రెండు సంవత్సరాలుగా శివరాంపల్లి కి వెళ్లే రహదారిలో సీసీ రోడ్డు పనులను వేస్తూ నిలుపుతున్నారు, గత నాలుగు రోజులుగా అర్ధాంతరంగా రోడ్డు పనులను నిలుపుదల చేశారు. రోడ్ అర్థాంత రంగా నిలిపివేయబడ టంతో నిత్యం ప్రయాణికులు, ప్రజలు అసౌకర్యానికి గురవ్తున్నారు. బస్సులు రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎందుకుంటున్నార .రెండు సంవత్సరాలు అయినా కూడా పనులు ఇప్పటికీ పూర్తి చెయ్యలేకపోయారని జిహెచ్ఎంసి అధికా రుల నిర్లక్ష్యమే కారణమన్నారు.సిసి రోడ్డుకు టెండర్ లేకుండా ఇష్టానుసారంగా రెండు సంవత్స రాల నుంచి పలు కాంట్రాక్టర్లు కొద్దికొద్దిగా వేస్తూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.

## ప్రభుత్వం చేపట్టిన వందరోజుల ప్రణాళికలో భాగంగా తడి చెత్త పొడి చెత్త కార్యక్రమం



**తొలిసమయం, ఇల్లందు.జూన్, 20.** ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోనే 16వ వార్డు నందు తడి పొడి చెత్త కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లాల్య మరియు వార్డ్ ఆఫీసర్ గిరీష మాట్లాడుతూ.... చెత్తను తడి, పొడిగా వేరుచేసి చెత్త సేకరణ వాహనాలకు అందించాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా 16వ వార్డు నందు పారిశుద్ధ అధికారులతో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడివాడ వీరభద్రం, 16వ వార్డ్ ఇంచార్జ్ ఉలింగ సతీష్, లింగంపల్లి శ్రీనివాస్,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఇల్లందు సింగరేణి స్కూల్ గ్రౌండ్ నందు రేపు భారీ బహిరంగ సభ

**తొలిసమయం, ఇల్లందు.జూన్20**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు సింగరేణి స్కూల్ గ్రౌండ్ నందు రేపు నిర్వహిం చనున్న భారీ బహిరంగ సభ స్థలాన్ని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పరిశీలించారు.రాష్ట్రమ ంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భారీ బహిరంగ సభకు హాజరుకానున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లపై చర్చించారు. సభ ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు లేకుండా, సభకు వచ్చే ప్రజలకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా చూడాలని అధికారులకు, పార్టీ నేతలకు సూచించారు. ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని ప్రజలు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డి.ఎస్.పి శ్రీ చంద్రబాను , ఇల్లందు సీఐ శ్రీ బత్తుల సత్యనారాయణ , మరియు నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, డి శివకుమార్, చిల్లా శ్రీనివాస్, చెన్నూరి కృష్ణ, ఎర్రసంగి ఎంకన్న, సైదా మియా, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి కల నెరవేర్చడమే

# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**కాంగ్రెస్ నాయకులు**

**ఖానాపూర్ , జూన్ 20:** బుధరావుపేట గ్రామంలో షేక్. ఉజ్మ నజీర్ మరియు జీల్లోజు రమ ఉపేంద్ర చారి గార్ల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ చేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి పేద వాడి కళ నెరవేర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అర్హులైన ప్రతి పేద వాడికి ఇల్లు తప్పకుండా 4 విడతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపడుతుందని అన్నారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఈ రోజు బుధరావు పేట గ్రామంలోఇళ్ళ నిర్మాణానికి ముగ్గు పోసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్,ఖానాపూర్ మండల్ ప్రధాన కార్యదర్శి పొడుపుగంటి మధుసుధన్ రావు, ఓబీసీ సెల్ ఖానాపూర్ మండల ప్రధాన కార్యదర్శి సింగు శ్రీనివాస్ బుధరావు పేట గ్రామ పార్టీ అధ్యక్షుడు %ంఎ% లాల్ సాహెబ్, సమన్వయ కమిటీ అధ్యక్షుడు పల్స రమేష్, బుధరావు పేట యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎస్.కె.నజీర్ మరియు సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు యూత్ నాయకులు ఎన్ ఎస్ యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదం

# ట్రాఫిక్ కానిస్టేబుల్ మృతి

**20 జూన్,ఎల్బీనగర్ ప్రతినిధి:** హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద అంబర్ పేట్ వద్ద బండిపై వస్తున్న కానిస్టేబుల్,టిప్పర్‌ను వెనకనుండి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన కానిస్టేబుల్.మృతుడు యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే కానిస్టేబుల్ మాన్ సింగ్‌గా గుర్తించిన పోలీసులు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## వార్డు సమస్యలు పట్టించుకున్న కౌన్సిలర్ దేవోజ్, తిరుమల సదానందం

**నర్సంపేట, జూన్,20:** 1వ వార్డు మరియు 2వ వార్డు పరిధిలోని సిసి రోడ్డులకు మరియు డ్రైనేజ్ కాలువలో ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి,విషపు పురుగులు మరియు మురికి నీరు దుర్వాసనతో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం , మున్సిపల్ కమిషనర్ మరియు శానిటైజేషన్ ఇన్స్పెక్టర్ గార్ల దృష్టికి తీసుకెళ్లడంతోవారు స్పందించి మున్సిపల్ సిబ్బందిని పంపించారు.మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం దగ్గరుండి సిబ్బంది చేత 1వ వార్డు మరియు 2వ వార్డు, సోషల్ వెల్ఫేర్ స్కూల్ పరిధిలోని మురికి కాలువలు మరియు సిసి రోడ్లకు ఇరువైపు పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, మురికి కాలువల శుభ్రం చేయించడం జరిగింది.